కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

శుక్రవారం 03 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన....

# మంత్రుల పేస్ మాస్క్ లతో ర్యాలీ

5



## మీనాక్షి మిరప విత్తనాలతో

# అన్నదాతకు సిరుల పంట...

- తెలంగాణ సీడ్స్, ఫెస్టిసైడ్స్ అధినేత గూడెపు నాగరాజు
- వెంకటాపురంలో మీనాక్షి సీడ్స్ క్షేత్ర ప్రదర్శన గ్రాండ్ సక్సెస్

3





# క్యాంటీన్‌ను లాభదాయకంగా నడపాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డిమాండ్‌కు అనుగుణంగా మెనూ ఏర్పాటు చేయాలి
- కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

2



## మంత్రి పొంగులేటికి వీఆర్వోల రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు

- మంత్రి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు
- వీఆర్వోల రాష్ట్ర కమిటీ కు మంత్రి పొంగులేటి అభినందనలు

5





## మున్నేరు వరద నియంత్రణకు

# పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

5

## పర్యాటకులను ఇంటి బంధువులవలె మర్యాదపూర్వకంగా ఆహ్వానించాలి

- నారాయణరావుపేట పర్యాటక ప్రదేశాలను పరిశీలించిన ఐటీడీఏ పీవో

4




# ఎమ్మెల్సీ కవితకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన సంవత్సరం సందర్భంగా శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర గురువారం రాత్రి కవిత నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు చెప్పారు.భాకాంక్షలు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన సంవత్సరం సందర్భంగా శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర గురువారం రాత్రి కవిత నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు చెప్పారు.

# ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యుడు అమ్మిరాజు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ద్రాక్షారామానికి చెందిన ఆయన మున్నూరుకాపు ప్రముఖులు మరికెల్ పోత సుధీర్ కుమార్ తో పాటు గురువారం రాత్రి ఎంపీ రవిచంద్రను నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

# క్యాంటీన్‌ను లాభదాయకంగా నడపాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డిమాండ్‌కు అనుగుణంగా మెనూ ఏర్పాటు చేయాలి
- కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించి క్యాంటీన్ లో కూర్చొని టీ త్రాగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, క్యాంటీన్ నిర్వాహకులతో, డిఆర్డిఓతో మాట్లాడుతూ, ఇందిరా మహిళా క్యాంటీన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని





అన్నారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో కలెక్టరేట్ ఉద్యోగుల డిమాండ్ ప్రకారం మెనూ ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత, రుచిపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటు లోటుపాట్లు లేకుండా క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు రెండవ అంతస్తులో క్యాంటీన్ ఉన్నట్లు తెలిసే విధంగా కలెక్టరేట్ ఆవరణలో, బస్ స్టాప్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ లో బయటి భోజనం అనుమతి ఉండరాదని, ఉద్యోగులు తమ వెంట తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కూర్చొని తినే విధంగా సూచించాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, ఉన్నారు.

# నేడే భారతీయ తొలి ఉపాధ్యాయురాలు వీరనారి సావిత్రిబాయి పూలే జయంతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా వీర నారిమణుల కార్యాలయం ఆవరణ. కిమ్స్ హాస్పిటల్ పక్కన జనవరి 3, 2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కలదని ఈ సమావేశం సందర్భంగా తెలియజేసినారు. ఈసమావేశంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి వీర నారీ మాత సావిత్రీబాయి పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, సమావేశాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ రేపు జరగబోయే సావిత్రిబాయి పూలే జయంతి సభను జయప్రదం చేయాలని ఈ సమావేశంలో ఆమె విజ్ఞప్తి చేశారు కార్యకర్తలు బహుజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ జయంతిని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు అదేవిధంగా వారు మాట్లాడుతూ... సావిత్రి బాయి పూలే, నిజమైన భారతీయ స్త్రీ తత్వానికి ప్రతీక. ఆమె కేవలం సంఘ సంస్కర్త, రచయిత్రి మాత్రమే కాదూ. ఆమె భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరు. స్త్రీ సాధికారత, అసమానతలకు విద్య ఒక్కటే పరిష్కారం అని నమ్మిన దార్శనికురాలు ఆమె. సావిత్రిబాయి పూలే 1831 లో జనవరి 3వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని సతారా జిల్లాలో గల నయాగావ్ గ్రామంలో జన్మించారు. ఆధునిక భారతదేశ చరిత్రలో రాజ్యాంగ నిర్మాత డా? బి.ఆర్. అంబేద్కర్, బహుజన రాజ్య స్థాపన ఉ ద్యమకారుడు కాన్షీరాం వంటి ఎందరో చరిత్ర సృష్టించిన చరిత్రాత్మక వ్యక్తులకు స్ఫూర్తి ఎ ప్రదాతగా నిలిచిన జ్యోతి బాపూలే (భర్త)తో కలిసి, కులమతాలకు అతీతంగా నిమ్న వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం ఒనర్చిన సావిత్రిబాయి పూలే చరితార్థురాలు. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు భూక్య జ్యోతి కార్యదర్శి కె.స్పందన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెంచిన కూలీ రేట్ల జీవోని వెంటనే విడుదల చేయాలి



**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ సివిల్ సప్లై జీసిసి హమాలీలకు పెంచిన కూలీరెట్ల జీవోని వెంటనే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ,ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు భూక్య శ్రీనివాస రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు త్రీ టౌన్ కార్యాలయంలో వారు ప్రెస్ రిలీజ్ చేస్తూ మాట్లాడుతూ సివిల్ సప్లై జెసిసి హమాలీ కూలి రేట్లు గత ఒప్పందం 2023 డిసెంబర్ తోనే ముగించిందని వారు తెలిపారు నూతన కూలి రేట్లు పెంచాలని హమాలీ సంఘాలు ప్రభుత్వాన్ని విన్నవించుకుంటే ది 3:10:2024 నా అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి రేట్లను ప్రస్తుతం ఉన్న 26 రూపాయల నుండి 29 రూపాయల వరకు అనగా మూడు రూపాయలు పెంచినారు ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియాస్ తో సహా చెల్లిస్తామని పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర కమిషనర్ ఉన్నత అధికారులు అంగీకరించారని వారు వారు తెలిపారు ఈ అమాలీ ఇచ్చిన వాగ్దానాలను వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ మూడు నెలలు కావస్తున్నా ఒప్పందం ప్రకారం నేటి వరకు జీవోను విడుదల చేయలేదని వారు తెలిపారు దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల కార్మిక సంఘాలు అందరూ కలిసి సమ్మెకు పిలుపునిచ్చారు తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల దశల వారి పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.

# టీజీఓ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చే తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ని ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు వై మంజుల శారద నాగేంద్ర కుమారి రాంబాబు ఏడీ శ్రీనివాసరావు జిల్లా టూరిజం ఆఫీసర్ సుమన్ చక్రవర్తి ఎంపీఈఓ రాంబాబు మెడికల్ ఏడీ శ్రీనివాసరావు డీపీఓ ఆశాలత డీటీఓ ఎస్ వి ఎస్ నరసింహం తదితరులు పాల్గొనడం జరిగింది.



# మీనాక్షి మిరప విత్తనాలతో అన్నదాతకు సిరుల పంట...

- తెలంగాణ సీడ్స్, ఫెస్టిసైడ్స్ అధినేత గూడెపు నాగరాజు
- వెంకటాపురంలో మీనాక్షి సీడ్స్ క్షేత్ర ప్రదర్శన గ్రాండ్ సక్సెస్

**వనంనాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

రైతు ఇంట సిరుల పంట కురిపించాలంటే మ్యాక్స్ సీడ్స్ వారి మీనాక్షి మిరప విత్తనాలను వాడాలని తెలంగాణ సీడ్స్, పెస్టిసైడ్స్ అధినేత నాగరాజు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం వెంకటాపురం గ్రామంలో మ్యాక్స్ సీడ్స్ వారి మీనాక్షి మిరప విత్తనాలు సాగుచేసిన వ్యవసాయ క్షేత్రాన్ని వారు





సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వందలాదిమంది రైతుల సమక్షంలో తెలంగాణ సీడ్స్ పెస్టిసైడ్స్ సంస్థ అధినేత నాగరాజు మాట్లాడుతూ.. వైరస్ బారి నుండి తట్టుకునేందుకు తమ కంపెనీ మార్కెట్లోకి విడుదల చేసిన మీనాక్షి మిరప విత్తనాలు తిరుగులేని దిగుబడును సాధిస్తున్నాయని అన్నారు. రైతులకు అత్యధిక రాబడి కి కృషి చేస్తున్నాయని అన్నారు. చీడపీడను తట్టుకొని భారీగా కొమ్మలతో పెరిగి కొమ్మలన్నీ విపరీతమైన కాయలతో నిండి ఉన్నాయని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. తెలంగాణ సీడ్స్ అధినేత నాగరాజు గత పాతికేళ్లుగా రైతులతో మమేకమై రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా మాక్స్ సీడ్స్ వారి మీనాక్షి మిరప విత్తనాలను సాగుచేసిన ఇద్దరు ఆదర్శ రైతులు షేక్ మౌలాలి, షేక్ సైదాను శాలువాతో ఘనంగా సత్కరించారు.

అనంతరం రైతులకు మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు.

**మీనాక్షి మిర్చి సాగు ప్రదర్శన గ్రాండ్ సక్సెస్...**





గురువారం తల్లాడ మండలం వెంకటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మ్యాక్స్ సీడ్స్ వారి మీనాక్షి వ్యక్తి సాగు వ్యవసాయ క్షేత్ర పర్యటన గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ ప్రదర్శనకు తల్లాడ మండలం తో పాటు జూలూరుపాడు వైరా కొనిజర్ల కామేపల్లి కారేపల్లి తదితర మండలాల కు చెందిన వందలాది మంది రైతులు నర్సరీ నిర్వాహకులు డీలర్లు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీనాక్షి సీడ్స్ రకం విత్తనాలు మిర్చి పంటలో నాణ్యమైన దిగబడిస్తున్నాయని అన్నారు. తట్టుకొని వైరస్ తీగులను సమర్ధవంతంగా ఎదుర్కొనే సత్తా మీనాక్షి సీడ్స్ ఉందని వారి ఈ సందర్భంగా తెలిపారు చెట్టుకు వచ్చిన పూత, కాత ను ప్రదర్శిస్తూ రైతులు వారి అభిప్రాయం తెలియజేశారు నమ్మకంగా దిగుబడులు ఇచ్చే ఈ రకాన్ని సాగు చేసుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీడ్స్ పెస్టిసైడ్స్ సంస్థ అధినేత గూడెపు నాగరాజు, రైతు మౌలాలి, పేస్ సైదా, ,మ్యాక్స్ ఏరియా మేనేజర్ నారాయణరావు మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, వీర, వినోద్ కుమార్, పవన్, వినోద్, హరి, ముఖ్యమైన రైతులు ఎస్.కె మౌలాలి, పోలపల్లి,కోటేశ్వరావు, ఉప్పర్ల సాంబశివరావు, ఎస్కే మీరా సాహెబ్,నీలవెల్లి వెంకటేశ్వర్లు, ఎస్కే జానీ మియా, ఎస్.కె చాంద్ పాషా, మస్తాన్ అలీ, మరియు నర్సరీ మిత్రులు దేవి భక్తుని రాజారావు, గంగాధర కోటయ్య కోడూరు లక్ష్మీనారాయణ కోడూరు వెంకటనారాయణ, గోరింట్ల సాయి, దైవభక్తిని శ్రీకాంత్, తదుర్లు రైతులు పాల్గొన్నారు.

## ఏనుగు మహేష్‌కు జిల్లా కలెక్టర్ అభినందన శాలువాతో సత్కారం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అప్పుడే వద్దాం అనుకున్నా.... పనుల్లో పడి కుదరలేదు.... వరదల సమయంలో చాలా చక్కగా పనిచేశారు... కష్టపడ్డారు అంటూ పీఎస్ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్ టీంను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సత్కరించారు. 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఐడిఓసి కి వెళ్ళిన మహేష్ ను, అతని టీం సభ్యులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.



## కరివేద అప్పారావు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



మధిర పట్టణ ప్రముఖులు, సుశీల విద్యా సంస్థల అధినేత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరివేద వెంకటేశ్వరరావు మరియు ఎర్రుపాలెం మండల మాజీ ఎంపీపీ చావా అరుణ తండ్రి కరివేద అప్పారావు మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. కరివేద వెంకటేశ్వరరావు(కెవి) తో ఫోన్లో మాట్లాడిన నామ నాగేశ్వరరావు వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అప్పారావు ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కోయిల రాములుగౌడ్‌కు మోకు దెబ్బ ఆర్థిక సాయం



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

మాదారం. కోయిల రాములు గౌడ్ కుటుంబాన్ని మోపు దెబ్బ జిల్లా కమిటీ పరామర్శించింది. మోబు దెబ్బ మండల ఉపాధ్యక్షులు కోయిల శ్రీనుగౌడ్ అధ్యక్షతన సంతాప కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావుగౌడ్ మాట్లాడుతూ కోయిల రాములు ఎంతో నీతి నిజాయితీగా బ్రతికినటువంటి వాడు.. ఎంతో ఉన్నతంగా బతికిన రాములు గారు కొన్ని వ్యాపారం రీత్యా పూర్తిగా ఆర్థికంగా దిగజారి పోవడమే కాక.. ఆరోగ్యం క్షినించిపోయి అకాల మరణం బాధాకరమని.. ఆ కుటుంబానికి మోకుదెబ్బ అండగా ఉంటుందని అన్నారు.. మండల అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావుగౌడ్ మాట్లాడుతూ మోకు దెబ్బ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని ఈ మండలంలో పేదలుగా ఉన్న గౌడ్ జాతికి నిరంతరం అన్ని రంగాల్లో సహాయాన్ని అందించే దిశగా మోకుదెబ్బ పనిచేస్తుందని చెప్పారు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ కోయిల రాములు మరణం బాధాకరమని అన్నారు.మోకు దెబ్బ ఈ ఖమ్మం జిల్లాలో పేద గౌడ జాతికి భరోసాగా నిలబడుతుందని. బహుజన జాతిని రాజ్యాధికారం వైపు ప్రయాణించే దిశగా మోపు దెబ్బ ఈ జిల్లాలో పనిచేస్తుందని చెప్పారు.జిల్లా నాయకులు తాళ్ల శ్రీను గౌడ్,మోకు దెబ్బ కారేపల్లి కార్యదర్శి తోటేటి రమేష్ గౌడ్, గౌడ జాతి కుల పెద్ద చంద్రయ్య, స్థానిక నాయకులు తుమ్మోజు రామమూర్తి, మోకు దెబ్బ మాదారం నాయకులు గడ్డం వెంకన్న గౌడ్, పబ్బుల రాములు గౌడ్, కోయిల శ్రీను గౌడ్, తదిరులు పాల్గొన్నారు.

# పర్యాటకులను ఇంటి బంధువులవలె మర్యాదపూర్వకంగా ఆహ్వానించాలి

## కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్‌లు పంపిణీ



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా అందించే చెక్కులను దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 31 మంది లబ్ధిదారులకు రూ.31,00,496/ విలువగల - చెక్కులను ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ ఆర్ ఐ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు (అబ్బులు) కుంజ శ్రీనివాసరావు మట్ట వెంకటేశ్వరరావు (శివాజీ) లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు పోదెం వీరయ్య పుట్టినరోజు సందర్భంగా భద్రాచలంలో జరిగిన వేడుకల్లో దుమ్ముగూడెం మండల నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమాచినేని, వినీల్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్, చింతిరేలా రవికుమార్, టీపీసీసీ మీడియా %ద% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ మండల వైస్ ప్రెసిడెంట్, తెల్లం హరికృష్ణ,యూత్ మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కంగళ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పూజారి సూర్యచంద్రరావు,గుమ్మడి శ్రీను, లంక యేసు,శంకర్ బూర లావణ్య తునికి జయరావు, కుంజా అర్జున్, తదితరులు పాల్గొన్నారు

## వరాహా అవతారంలో పర్ణశాల రామయ్య



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

ముక్కోటి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు పర్ణశాల ఆలయంలో సీతారామచంద్ర స్వామివారు వరాహావతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీమతి కె. కల్యాణి వారిచే శ్రీనివాస కల్యాణం హరికథా కాలక్షేపం నిర్వహించారు. తదుపరి స్వామివారికి కోలాటం వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యముల నడుమ ఘనంగా తిరువీధి సేవ నిర్వహించారు. స్థానికులు భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని తరించారు ఈకార్యక్రమాలలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరు రవికుమార్ శర్మ, నలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భారద్వాజాచార్యులు, శివ, రాము తదితర సిబ్బంది పాల్గొన్నారు.

- **ఆదివాసి గిరిజనుల సాంప్రదాయాలు ఆచారాలను పర్యాటకులకు అర్థమయ్యే పద్ధతిలో వివరించాలి**
- **భద్రాచలం ఐటీడీఏ ఏపీవో బి.రాహుల్**
- **నారాయణరావుపేట పర్యాటక ప్రదేశాలను పరిశీలించిన ఐటీడీఏ పీవో**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

నారాయణరావుపేట బొజ్జిగుప్ప పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులను మన ఇంటి బంధువుల వలె మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఆదివాసి గిరిజన సాంప్రదాయాలతో సపర్యలు చేయాలని భద్రాచలం ఐటిడిఏ పిఒబి రాహుల్ అన్నారు. గురువారం దుమ్ముగూడెం మండలం పాత నారాయణపేట గ్రామంలో పర్యాటకుల కోసం తయారు చేస్తున్న ప్రదేశాలను ఆయన పరిశీలించారు. గ్రామ సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఏ విధముగా అతిథి మర్యాదలు చేయనున్నారు అన్న విషయాలను గ్రామస్తులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే పర్యాటక అతిథులకు





తప్పనిసరిగా గిరిజన సాంప్రదాయ ప్రకారము లోపలికి ఆహ్వానించి ఆచార వ్యవహారాలకు సంబంధించిన విషయాలు వారికి తెలియజేయాలని, ఊరి కట్టుబాట్లు పురాతన కాలము నాటి నివసిస్తున్న ఇండ్లు గిరిజనుల



పంట పొలాలు ఔషధాలకు సంబంధించిన మొక్కలు గిరిజన వంటకాలు తయారుచేసి వాటి విశిష్టత గురించి వారికి తెలియజేయాలని అన్నారు. పర్యాటకులకు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు పర్యాటకులకు చూపెట్టి వాటిలోని సారాంశాన్ని వారికి తెలియజేయాలని, వివిధ ఆకుకూరలు మరియు ఔషధ గుణాలు కలిగిన ఆకుకూరలతో తయారుచేసిన వంటకాలు వారికి వడ్డించిన ఆకుకూరలకు సంబంధించిన గుణగణాలు గురించి విశిష్టత గురించి పూర్తిస్థాయిలో వివరించాలని అన్నారు. అనంతరం పాత నారాయణపేట లోని ఆర్చరీ క్రీడా స్థలాన్ని, బొజ్జు గుప్పలోని చెరువులో బోట్ షికారు, మొక్కజొన్న, ఇతర పంటలను పరిశీలించారు. పర్యాటకులకు అందించే ఆహారము పరిశీలించారు. పర్యాటకులను గ్రామానికి ఏ విధంగా మర్యాదపూర్వకంగా ఆహ్వానించారో, అదే మర్యాదపూర్వకంగా తిరిగి వారిని పంపించాలని అన్నారు. పర్యాటకానికి అణువుగా నిర్మాణం చేపడుతున్న మంచెలు మరియు ఆర్చరీ, స్వాగత ద్వారాలు ఐదో తారీకు వరకు పూర్తి కావాలని, పర్యాటకులకు ఈ స్థలాలను విశిష్టతను తెలపడానికి గైడును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ ప్రదేశంలో ప్లాస్టిక్ ను మాత్రం పూర్తిగా నిషేధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపీఎంలు హేమంత్ ని, సుకన్య, కిషోర్, నాగేశ్వరరావు సెక్రెటరీ ప్రవంతి, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న పంచాయితీ కార్యదర్శి పోస్టులను భర్తీ చేయాలి

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం మండలంలో ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీ పోస్టులను వెంటనే నింపాలని బి.ఎస్.పి దుమ్ముగూడెం మండల ఇన్చార్జ్ కొప్పుల నారాయణ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల పరిధిలో అతి పెద్ద పంచాయతీ అయిన పర్ణశాల గ్రామ పంచాయితీ కార్యదర్శుల సాధారణ బదిలీల వల్ల ఖాళీ ఏర్పడగా గ్రామపంచాయతీలో ప్రజా ప్రయోజన కార్యక్రమాల కు ఆటంకం కలుగుతోందని కొప్పుల నారాయణ అన్నారు. ఖాళీగా ఉన్న కార్యదర్శి స్థానాలను రెగ్యులర్ ఉద్యోగులతో భర్తీ చేయకుండా సమీప పంచాయితీ కార్యదర్శులతో తాత్కాలిక ఏర్పాటు చేయడం వల్ల ఆయా పంచాతీల ఇన్చార్జి కార్యదర్శులు పూర్తిస్థాయిలో సమయం కేటాయించకపోవడం అందుబాటు లో లేకపోవడం తో ఆయా ప్రాంతాలలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కార్యదర్శులు లేక ఖాళీగా ఉన్న గ్రామ



పంచాయతీలకు మండలంలో ఉన్న ఇతర గ్రామపంచాయతీ కార్యదర్శులను ఇన్చార్జిగా నియమించడం వల్ల వారిపై పని భారం పెరిగి తీవ్ర ఇబ్బందులకు ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీ పోస్టులను భర్తీ చేసి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలకు కార్యదర్శులను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ కార్యక్రమాలను సజావుగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రేపు ఖమ్మంకు డాక్టర్ కే ఏ పాల్ రాక

- **సర్పంచ్‌లు మేధావులతో ఆత్మీయ సదస్సు**
- **మీడియాతో ముఖాముఖి..**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ రేపు ఖమ్మం రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సదస్సులను నిర్వహిస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపెయిన్లు చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను పూర్తి చేశారు. ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించ నున్నారు. అనంతరం సర్పంచులు, మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించ నున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పొంగులేటికి వీఆర్వోల రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు

- మంత్రి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు
- వీఆర్వోల రాష్ట్ర కమిటీ కు మంత్రి పొంగులేటి అభినందనలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గరికె ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గురువారం రాత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ... పూర్వ వీఆర్వోలను రెవెన్యూ శాఖలోకి తీసుకునే విధంగా ఆప్షన్ పద్ధతిని ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. పూర్వ వీఆర్వోలకు సముచిత స్థానం కల్పించామని అన్నారు. నూతనంగా వస్తున్న ఆర్ఓఆర్ చట్టం తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి, రెవెన్యూ శాఖకు గత వైభవాన్ని తీసుకువస్తుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు మాట్లాడుతూ... పూర్వ వీఆర్వోలకు ఆప్షన్ పద్ధతిలో రెవెన్యూలోకి వచ్చేందుకు అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్రంలోని ఉన్నతాధికారులకు, ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, మంత్రులు, ముఖ్యంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాబోవు కాలంలో వీఆర్వోలు రెవిన్యూ శాఖలో నిబద్ధతగా పనిచేసి నిజాయితీని నిలుపుకుంటామని అన్నారు.

**కలెక్టర్, జిల్లా అధికారులకు శుభాకాంక్షలు...**



నూతన సంవత్సరం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, రెవిన్యూ ఆధనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, డిఆర్ఓ రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్, శ్రీలత,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరుణ, మరియు సిబ్బందికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో అధికారులకు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థ పటిష్టతకు సహకరించిన కలెక్టర్ ముజామిల్ ఖాన్,అదనపు కలెక్టర్ కు, డీఆర్ ఓ, ఏ ఓ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

రాష్ట్ర నాయకులు, ధరావత్ భాస్కర్, ఎస్ కే జానిమియా, రాజారత్నం, వజ్జ రామారావు, చర్ల శ్రీనివాసరావు, వాంకుడోత్ వెంకన్న,బంక భాస్కర్,అంగోత్ ఉపేందర్, శాంతరావు, జాడి నర్సింహారావు కామళ్ళ రవితేజ,పల్లి శ్రీకాంత్, కొంపల్లి రాజా,గంపల నరేష్, భద్రం, జనార్దన్, ఆనందరావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన....

# మంత్రుల ఫేస్ మాస్క్ లతో ర్యాలీ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హనుమకొండలో ఇచ్చిన హామి మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగుల క్రమబద్ధీకరణ అమలు కై అన్ని జిల్లాలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సమగ్ర శిక్షా - నిరవధిక సమ్మె లో భాగంగా గురువారం ఖమ్మం నగరం ప్రేవిలియన్ గ్రౌండ్ నుండి సీఎం రేవంతి రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు సీతక్క , శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , తుమ్మల నాగేశ్వరా రావు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి ల ఫేస్ మాస్కులు ధరించి పాత బస్టాండు , వైరా రోడ్డు , జడ్పీ సెంటర్ , ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా ఐటి హబ్ బస్టాండ్ వరకు నినాదాలు చేసుకుంటూ సుమారు 350 నుండి 400 మంది దాకా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు 23వ రోజు భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో యూనియన్ మెంబెర్స్ ఉమెన్స్ ప్రెసిడెంట్ ఎం.విజయ లక్ష్మి , సెక్రటరీ లచ్చిరాం కృష్ణ ప్రసాద్ , కే.అనిల్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్ , సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ధరావత్ గోపి మరణం పార్టీకి తీరని లోటు....

- సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ సంతాపం



**కానాపురం హవేలి, కెరటం న్యూస్ ప్రతినిధి**

టేకులపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సభ్యుడు ధరావత్ గోపి (21) గత కొంతకాలంగా అనారోగ్యం బారిన పడి గత రాత్రి 11 గంటల సమయంలో మరణించడం జరిగింది. గురువారం ఉదయం గోపి మృతదేహంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, వై విక్రమ్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హవేలీ కమిటీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు గోపి మృతదేహానికి నివాళులర్పించి మాట్లాడుతూ గోపి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని అతి చిన్న వయసులో అనారోగ్యం పాలై చనిపోవడం బాధాకరమని, గోపి కుటుంబ సభ్యులంతా పార్టీని అంటిపెట్టుకొని పనిచేసే వాళ్ళని, ఆ కుటుంబంలో గోపి తో పాటు ముగ్గురు పార్టీ సభ్యులు ఉండి పార్టీకి ఈ ప్రాంతంలో అండగా ఉంటున్నారని కొనియాడారు. గోపి తల్లి చిన్నతనంలోనే చనిపోతే అతని పెద్దమ్మ భూక్య సరస్వతి పెంచి పెద్ద చేసి వివాహం చేసిందని, భూక్యా సరస్వతి గతంలో కానాపురం హవేలీ పంచాయతీలో సిపిఎం పార్టీ తరపున వార్డు మెంబర్ గా కూడా పని చేశారని గుర్తు చేశారు. గోపి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, టేకులపల్లి గ్రామ సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరావు, పెద్ది నాగయ్య , పోతురాజు వెంకటి, భూక్య వెంకటేశ్వర్లు, మండల నాయకులు సత్తెనపల్లి శ్రీను, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, నల్లమల సత్యనారాయణ,వేదగిరి మురహరి, గ్రామ పెద్దలు చిలకల వెంకటేశ్వర్లు, పిన్నింటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.